


# నవభూమి

## పాలమూరు

అనుబంధం

06 ఏప్రిల్,2025 ఆదివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### విద్యతోనే యాదవుల

# అభివృద్ధి సాధ్యం



**భూత్పూర్ నవభూమి :** సమాజంలో విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు చలికాని వెంకట్ యాదవ్ అన్నారు. శనివారం స్థానిక కేఎంఆర్ ఫంక్షన్ హాల్ లో యాదవ విద్యావంతుల వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా దేశంలో కుల గణన సర్వే జరుపలేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కులగణన చేపట్టి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో( %ూశీఝశ్రీ దీశీుఎ జుశ్రీవవ్షిఱశీఅం%) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు, పార్టీల ఎజెండాలను పక్కనపెట్టి బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామన్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని యాదవులు ముందుకు సాగాలని సూచించారు.ముఖ్యంగా యాదవులలో విద్యావంతులు చాలా తక్కువ శాతం ఉన్నారని , ఏ కులమైన విద్యతోనే సాధ్యమని పేర్కొన్నారు. సమాజంలో అల్ప సంఖ్యాకులు రాజకీయాలను శాసిస్తున్నారంటే అందుకు ప్రధాన కారణం చదువు, ఆర్థికంగా ఎదగడం, సామాజిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండడమేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేస్తే బీసీలు ఎక్కువ శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, విద్యావంతుల వేదిక సభ్యులు జుర్రు నారాయణ, బాలస్వామి, రవి కుమార్ యాదవ్, మండల నాయకులు ఉషన్న, శాంతన్న, భీమన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సన్న బియ్యం పంపిణీలో కలెక్టర్,

# ఎమ్మెల్యే సహా పంక్తి భోజనం

**బిజినేపల్లి నవభూమి :** ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని కలెక్టర్ సంతోష్ , ఎమ్మెల్యే రాజారెడ్డి అన్నారు.శనివారం నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం కీమ్యాతండా గ్రామంలో రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసిన సన్న బియ్యంతో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో వారు పాల్గొని గ్రామస్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు. పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో రాములు, వెంకటస్వామి, తిరుపతయ్య, రామచందర్, శీను, వెంకటేష్ గౌడ్, తిరుపతి, తదితరులు ఉన్నారు.




### డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

# సేవలు చిరస్మరణీయం

- ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా కూడా దేశానికి సేవలు అందించారు
- మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త
- దేశానికి చేసిన సేవలని యువత, స్ఫూర్తిగా తీసుకోవాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్




**వనపర్తి ఏప్రిల్ 05(నవభూమి ప్రతినిధి):** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారి చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాస్వామికులు, స్వాతంత్ర్య పోరాట యోధుడు, మంచి పాలనా దక్షత కలిగిన నాయకుడు, అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్య రత్న, దేశంలో సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహనీయుడు స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా కూడా దేశానికి సేవలు అందించారని అన్నారు. ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారని, విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా గాంధీతో కలిసి స్వతంత్ర ఉద్యమం లో పాల్గొన్నారని, మొదటి మంత్రివర్గంలో స్థానం సంపాదించి దేశానికీ సేవలు అందించారని అన్నారు. కరువు కోరల్లో చిక్కిన భారతావనికి వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారని. యావత్ భారత ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారని ఇటువంటి మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, వారి దేశానికి చేసిన సేవలని యువత, స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, డీసీఆర్బి ఎస్సై తిరుపతి రెడ్డి, శిక్షణ ఎస్సైలు వేణుగోపాల్, నరేష్, హిమబిందు, దివ్య, డీసీఆర్బీ, ఎస్బి, ఐటీకోర్, సీసీఎస్, క్లూస్ టీం, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సభను విజయవంతం చేసిన మాజీ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్





**కల్వకుర్తి,కడ్తాల్,ఏప్రిల్ 05,నవభూమి:–** ఈ నెల 3న తమ ఆహ్వానం మేరకు కడ్తాల్ మండలంలోని ముద్విన్, చరికొండ గ్రామపంచాయతీలలో పర్యటించి బోయిన్ గుట్ట తండాలో నిర్వహించిన సభను విజయవంతం చేసిన మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తో పాటు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డిని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.శనివారం వారి నివాసాల్లో కలిసి పూలబొక్కలు ఇచ్చి సన్మానించారు.వారి రాకతో కడ్తాల్ బిఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని త్వరలోనే జరిగే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను వారు అభినందించారు సభను విజయవంతంగా నడిపించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్ రాంపాల్ నాయక్ మాజీ సర్పంచ్ లాల్కోట నర్సింహా గౌడ్ నాయకులు అంజి నాయక్ ఈశ్వర్ నాయక్ శ్రీను నాయక్ ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దేశద్రోహులపై చర్యలు తీసుకోవాలి

**కల్వకుర్తి,ఏప్రిల్ 5,నవభూమి:–** శుక్రవారంకల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన ముస్లిం జేఏసీ ర్యాలీలో కొందరు ముష్కరులు హిందుస్థాన్ ముర్దాబాద్ అంటూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ని తీవ్రమైన పదజాలంతో దూషిస్తూ నానా బూతులు తిడుతూ,భారత రాజ్యాంగం కల్పించిన నిరసన ర్యాలీ హక్కుని కాలరాయడమే కాకుండా,దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడ్డందుకు సుమోటోగా కేసు నమోదు చేయాలని,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి %ఋూ% వెంకటేశ్వర్లుకి భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి శాఖ ఫిర్యాదు చేయడం జరిగింది.



### ఊర్కొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో

# ప్రత్యేక పూజలు చేసిన టాస్క్ సిఓఓ

- ◆ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతోభక్తుల సౌకర్యార్థం రక్షిత తాగునీటికై
- ◆ రూ.5,00,000/-(ఐదు లక్షలతో) మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ



**కల్వకుర్తి,ఏప్రిల్ 5,నవభూమి:–** ఉర్కొండ మండలం ఉర్కొండ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్%�డ% టాస్క్ శివవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.స్వామివారి దర్శనం అనంతరందేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం రక్షిత త్రాగునీటికోసమై దేవాలయకమిటీ కోరికమేరకుసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ.5,00,000/-(ఐదు లక్షలతో)(బోర్ మోటర్ తో సహా)మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈరోజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...తన ఇష్టదైవం శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి స్వామి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,అలాగే దేవాలయ కమిటీ విజ్ఞప్తిమేరకు భక్తుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈరోజు భూమి పూజ చేయడం జరిగిందని,ఎంతో ప్రాముఖ్యత కలిగిన పబ్బతి ఆంజనేయస్వామి వారికి తన వంతు సేవ చేసుకొనే భాగ్యం దక్కడం సంతోషంగా ఉందని,దేవాలయానికి సంబంధించి ఎలాంటి సహకారానికైన ముందుటామని తెలియజేశారు.దేవాలయ కమిటీ చైర్మన్ మరియు పాలక వర్గం సభ్యులు మాట్లాడుతూ...అడగగానే గొప్ప మనసుతో స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ మరియు బోర్ మోటర్ ఏర్పాటు



చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకొని అయరారోగ్యాలతో ముందుకు సాగాలని కోరుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ పాలకమండలి చైర్మన్ సత్య నారాయణ రెడ్డి,ఈ.వో సత్య చంద్రారెడ్డి,ఊరుకొండ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి,అయూబ్ పాషా,రమేష్ నాయక్,అబ్దుల్ సమీ,గోపి,శ్రీనివాసులు,యూత్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, వహీదొద్దీన్,మనోహర్ రెడ్డి, ఆరిఫ్,పాలకమండలి సభ్యులు ఆలయ అర్చకులు దత్తాత్రేయ శర్మ ,మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అందరికీ ఆదర్శం

**నాగర్ కర్నూల్ నవభూమి :** కమ్యూనిస్టు యోధుడు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య రాజకీయ ప్రస్థానం, ప్రజానికానికి చేసిన పోరాటాలు, నిరాడంబరత, అందరికీ స్ఫూర్తిదాయకమని శాసన మండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో సీఎన్ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో చింతలపల్లి నిర్మలాదేవి నారాయణ రావు జీవన సాఫల్య పురస్కారాన్ని గుమ్మడి నర్సయ్యకు అందజేసి శాలువా, మెమొంటో సత్కరించి రూ. 25 వేల నగదును అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ కమ్యూనిస్టుగా ఆయన జీవితం ప్రజలకు అంకితం చేశాడని అన్నారు.అవార్డు గ్రహీత గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో తన సేవలను, జీవితాన్ని గుర్తించి సీఎన్ఆర్ విద్యాసంస్థలు అవార్డు ఇవ్వడం గర్వకారణమన్నారు. తన జీవితాంతం కమ్యూనిస్టు పార్టీలోనే ఉంటూ ఇల్లెందు ప్రజల గొంతుకగా నిస్వార్థ సేవ చేస్తానని పేర్కొన్నారు.సమసమాజం కోసం, పేదరిక నిర్మూలనకోసం కూలిరేట్లకోసం, గిట్టుబాటు ధరలకోసం పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం పోడుభూముల సమస్యలు పరిష్కరించాలని, ఆదివాసీ గిరిజనులకు పట్టాలివ్వాలని కోరారు. కమ్యూనిజం పోయిందని బాధపడాల్సిన అవసరం లేదని, తరతరాలుగా త్యాగాలు చేసి కమ్యూనిస్టు పార్టీ పేదలకోసం పనిచేసిందని, అదే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి చింతలపల్లి భాస్కర్ రావు సభాధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర నాయకులు బాల్ నర్సింహ, ఆనంద్ జీ, సీపీఎం నాయకులు వర్దం పర్వతాలు,



ఆర్.శ్రీనివాస్, ఐద్వా సంఘం అధ్యక్షురాలు కందికొండ గీత, ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్. పద్మ, గుమ్మడి నర్సయ్య కూతురు ప్రొఫెసర్ అనురాధ, ప్రజాపంథా నాయకులు కృష్ణ, బయోపిక్ డైరెక్టర్ పరమేశ్వర్ హివ్రాలే, డాక్టర్ నూర్జహాన్, కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, నాగవరం బాల్ రాం, డాక్టర్ రామ్ కిషన్, సమన్వయ కర్తలు వనపట్ల సుబ్బయ్య, కందికొండ మోహన్, కల్వకోలు మద్దిలేటి, పి.వహీద్ ఖాన్, ఎదిరెపల్లి కాశన్న,ముచ్చర్ల దినకర్, వెంకటపతి గుడిపల్లి నర్సింహ్మా రెడ్డి , కాశీదాసు, ఆర్కల రాజేష్, విష్ణుమూర్తి, గాయకుడు సత్తార్, గుడిపల్లి నిరంజన్, సి.భాస్కర్ రావు, కుటుంబ సభ్యులు వెంకటేష్ చంద్రకళ, కవిత, ఫస్టియోద్దీన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**ఊట్కూర్ నవభూమి :** తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్ పర్సన్‌గా ఎంపికై బాధ్యతలు స్వీకరించి శనివారం స్వగ్రామం చిన్నచింతకుంట మండలం పర్కాపురం గ్రామానికి ఆమె చేరుకుంది.విషయం తెలుసుకున్న ఊట్కూర్, కృష్ణ, మాగనూర్, మక్తల్, నర్వ మండలాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామానికి వచ్చి సీతమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఊట్కూర్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఎల్కోటి నారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, మోహన్ రెడ్డి, కృష్ణ మండలం హిందూపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ గౌడ్, ఉసేనప్ప గౌడ్, సద్దాం హుస్సేన్ తదితరులు ఉన్నారు.



## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**కల్వకుర్తి,ఏప్రిల్ 5,నవభూమి:-** పార్లమెంటులో వక్ఫ్ బోర్డ్ బిల్ పాసైన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీచిత్రపటానికి కల్వకుర్తి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలకాలంగా పేద ముస్లింలకు జరుగుతున్న అన్యాయాన్ని ఈ బిల్లుతో నిరోధించవచ్చు ఉన్నత వర్గాల చేతిలో చిక్కుకున్న భూములను పేద ముస్లింలకు వాటా దక్కేల ఈ బిల్లు కృషి చేస్తుందని చెప్పారు.కల్వకుర్తి మున్సిపాలిటీ మరియు రూరల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**వనపర్తి ఏప్రిల్ 05(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, దళితుల హక్కుల కొరకు పోరాటం చేసిన మహానీయుడు, దళిత జాతి ముద్దుబిడ్డ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని ఆయన జ్ఞాపకాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వెంకట్రాములు, మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జగదీశ్వర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ,సునీల్, బురమోని రాములు యాదవ్, గంధం సాయి కుమార్,రణధీర్ రెడ్డి, సాయి గౌడ్,ధూపం సర్వేస్,భాను ప్రకాష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎసైని సన్మానించిన శ్రీ వినాయక మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్

**వనపర్తి ఏప్రిల్ 05(నవభూమి ప్రతినిధి):**పెబ్బేరు నూతన ఎస్ఐ యుగంధర్ రెడ్డి ని శనివారం పెబ్బేరు శ్రీ వినాయక మినీ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మినీలారి అసోసియేషన్ అధ్యక్షుడు సి.సురేష్ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, నాగన్న, రాజు, దేవేందర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, రాముడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై దాడులు.. నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం



**ఊట్కూర్ నవభూమి :** పేకాట స్థావరంపై దాడులు నిర్వహించిన పోలీసులు నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణంరాజు తెలిపిన వివరాలు మేరకు.. ఊట్కూర్ మండల శివారులో శనివారం మధ్యాహ్నం సమయంలో కొందరు వ్యక్తులు నగదుతో పేకాట ఆడుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారని వివరించారు.ఈ దాడిలో ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 7,700 నగదు, ఆరు సెల్‌ఫోన్లను , మూడు బైక్ లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. గేమింగ్ ఆక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై వివరించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ కు భూమి పూజ



**ఉర్కొండ నవభూమి :** మండలంలోని ఉర్కొండ పేట పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న మినరల్ వాటర్ ప్లాంట్‌కు ఫౌండేషన్ సీఈవో సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్న ధ్యేయంతో కొత్తగా బోర్‌వేసి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆంజనేయస్వామికి తన వంతు సేవ చేసుకొనే భాగ్యం దక్కడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఆలయం ఈవో సత్య చంద్రారెడ్డి , నిఖిల్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకు, న్యాయ పోరాటానికి ప్రతీక బాబూ జగ్జీవన్‌రాం



**నాగర్ కర్నూల్ నవభూమి :** డాక్టర్ బాబూ జగ్జీవన్‌రాం నిస్వార్థ సేవకు, న్యాయ పోరాటానికి ప్రతీక అని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు . సామాజిక న్యాయం, సమానత్వం కోసం అట్టడుగు వర్గాల తరపున అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రాం అని అన్నారు పట్టణంలోని పాత కలెక్టర్ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తదితరులు పాల్గొని జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో ఎంతో ప్రభావ వంతమైన నాయకుడు మాత్రమే కాకుండా, నిస్వార్థ సేవకు, న్యాయ పోరాటానికి ప్రతీక అని కొనియాడారు. సామాజిక శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషి, నిస్వార్థంగా కొనసాగించిన ఉద్యమాలు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం, ఇచ్చిన సందేశం మనకు నిరంతర స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రాం జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలిచాయని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన, న్యాయం , సమానత్వానికి నిలువెత్తు ప్రాతినిధ్యంగా నిలిచారని తెలిపారు.జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రజా ప్రతినిధిగా తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, ఆయనను ఆదర్శంగా యువత ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి పి. వి. శ్రావణ్ కుమార్, షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్ , ఎ ఎస్ డబ్ల్యూ వో శ్రీకర్ రెడ్డి, దళిత సంఘాల నాయకులు వెంకేశ్వరం నిరంజన్, జెట్టి ధర్మరాజు, విజయ్, మాజీ కౌన్సిలర్లు వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీలో వేగవంతంగా వెంటిలేషన్,మట్టి తవ్వకాల పనులు

**నాగర్‌కర్నూల్‌నవభూమి:** ఎస్ఎల్‌బీసీలో సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రోజు మాదిరిగానే శనివారం నీటిని డీ వాటరింగ్ చేస్తూ తేలిన మట్టిని బయటకి లోకో ట్రైన్ ద్వారా తరలిస్తున్నారు. ప్రమాదం జరిగిన స్థలం నుంచి 100 మీటర్ల పొడవునా లోపలి భాగంలో కన్వేయర్ బెల్టును పునరుద్ధరించడంతో అక్కడి నుంచి లోపలి వైపునకు శనివారం వెంటిలేషన్ పనులను చేపట్టారు. సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి శివశంకర్ రెస్క్యూ బృందాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బీసీలో (%ూాదీజ%) సొరంగంలో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు, సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ, నిరంతరాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.టన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. జీఎస్ఐ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ, సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు.శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి వైస్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, పాల్గొన్నారు.

